**అభ్యాసకులకు ముఖాముఖి (PCP) తరగతులు :**

AP.Open School స్టడీ సెంటర్‌గా గుర్తించిన ఉన్నత పాఠశాల / జూనియర్ కళాశాల యందు సెలవు రోజులలో అభ్యాసకులకు 30 ముఖాముఖి తరగతులు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించబడతాయి. ఇంటర్మీడియట్ సైన్స్ సబ్జెక్టులకు 24 ప్రాక్టికల్ తరగతులు నిర్వహించబడతాయి.

**2024-25 విద్యాసంవత్సరంలో AP Open School కోర్సుల్లో ప్రవేశం పొందు విధానం :**

- అభ్యాసకులు స్వయంగా ఇంటర్నెట్ ద్వారా లేదా ఏదైనా AP Online కేంద్రాల ద్వారా లేదా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా SSC/Inter నందు ప్రవేశ దరఖాస్తు నమోదు చేసుకోవచ్చును.
- ప్రవేశం కోరు ప్రతి అభ్యాసకుడు వారి వ్యక్తిగత సెల్ పోన్ నెంబరు, ఆధార్ నెంబర్‌ను ప్రవేశ దరఖాస్తులో నమోదు చేయవలెను.
- అభ్యాసకులు ప్రవేశ నమోదుకు సంబంధించిన ఇతర సమాచారము కొరకు https://apopenschool.ap.gov.in వెబ్ సైట్ నందు Prospectus ను గమనించగలరు.

**త్వరపడండి...**
**2024-25 విద్యా సంవత్సరమునకు**
**SSC & INTERMEDIATE కోర్సులకు**
**అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయి**

మహిళలకు, పలు రకాల వృత్తుల్లో, వ్యాపార రంగాలలో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘాల సభ్యులకు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారికి సువర్ణావకాశం

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్స్, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది, గ్రామ/వార్డు వాలంటీర్లు, గ్రామ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వ అధికారులు కలిసి సంయుక్తంగా ఓపెన్ స్కూల్‌లోని SSC and INTERMEDIATE కోర్సుల్లో నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

# ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (ఉర్దూ) ప్రాంగణము,
పరీక్షా భవన్, గుంటూరు - 522 001

Website : https://apopenschool.ap.gov.in Phone : 0863-2239151
E-mail : diraposs@apschooledu.in

# ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం

**(దూరవిద్యా విధానం)**

పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**Be Educated... Be Empowered**

విద్య-వికాసం-సాధికారత

**గుంటూరు - అమరావతి**

**అందిస్తున్న కోర్సులు**

## పదవ తరగతి & ఇంటర్మీడియట్

**ప్రత్యేకతలు**

- సరళమైన సార్వత్రిక విద్యావిధానం.
- మహిళలకు, పలు వృత్తి, వ్యాపార రంగాలలో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, వివిధ సంఘ సభ్యులకు మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఒక సదవకాశం.
- సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయి.
- ఇష్టమైన ఏవైనా 5 సబ్జెక్టులతో కోర్సు పూర్తి చేయవచ్చు.
- ఉచిత పాఠ్య పుస్తకాలు లేక సులభమైన స్వీయ అభ్యసన సామాగ్రి (Self Learning Material) అభ్యాసకుల ఇంటికే పంపించబడును.
- జ్ఞానధార యూట్యూబ్ ఛానల్ మరియు https://apopenschool.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఇ-కంటెంట్.
- మహిళలు, SC, ST, BC, మైనారిటీలు, దివ్యాంగులు (CwSN), ట్రాన్స్‌జెండర్లు మరియు మాజీ సైనిక ఉద్యోగులకు అడ్మిషన్ ఫీజు రాయితీ.
- డిజిలాకర్ సౌలభ్యం. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠంవారి SSC మరియు ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్లు డిజిలాకర్‌లో అందుబాటులో ఉంచబడను.

## పదవ తరగతి (SSC)

పాఠశాలల్లో చదువుకునే అవకాశం లేని బాల బాలికలకు మరియు వయోజనులకు విద్యను అందించుటకై దేశంలోనే ప్రప్రథమంగా 1991వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం A.P. Open School దూర విద్యా విధానాన్ని ప్రారంభించింది. 2008-09 విద్యా సంవత్సరంలో ఈ విధానం ద్వారా నూతనంగా SSC కోర్సును ప్రవేశ పెట్టింది.

ప్రభుత్వ ఉత్తర్వుల జి.ఓ.ఆర్.టి.నెం. 723, పాఠశాల విద్యా శాఖ (బడ్జెట్-ఎస్.ఎస్.ఎ.) తేది : 27-9-2008 ప్రకారం, ఓపెన్ స్కూల్ వారి పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ పాఠశాలల 10వ తరగతికి సమానం. ఈ సర్టిఫికెట్‌కు ప్రభుత్వ గుర్తింపు ఉంది. ఈ సర్టిఫికెట్ ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలకు అర్హత కల్పిస్తుంది.

**ప్రవేశ అర్హతలు :** చదువుకు దూరమైన వారికి, బడి మధ్యలో మానేసిన వారికి SSC లో ఫెయిల్ అయిన వారికి, మరియు 14 సంవత్సరములు నిండి చదవగలిగిన మరియు వ్రాయగలిగిన పరిజ్ఞానం కలిగి ఎటువంటి విద్యార్హతలు లేనప్పటికి ఆగష్టు 31, 2024 నాటికి 14 సంవత్సరములు నిండిన వారందరూ అర్హులే. గరిష్ఠ వయో పరిమితి లేదు.

**బోధనా విషయాల (Subjects) ఎంపిక :** ఓపెన్ స్కూల్ నందు బోధనా విషయాలు రెండు గ్రూపులుగా విభజింపబడ్డాయి. అభ్యాసకులే స్వయంగా వారికి నచ్చిన బోధనా విషయాలను క్రింది గ్రూపుల నుండి ఎంపిక చేసుకునే సౌకర్యం ఉంది.

**గ్రూప్ 'ఎ'** - భాషలు

**గ్రూప్ 'బి'** - మెయిన్ సబ్జెక్టులు (భాషేతర విషయాలు)

**బోధనా మాధ్యమం (Medium of Instruction) ఎంపిక :** తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మరియు ఒరియా మాధ్యమాలను ఎంపిక చేసుకునే సౌకర్యం ఉంది.

**కోర్సు కాల వ్యవధి :** ఒక్క సంవత్సరము.

**ప్రవేశ చెల్లుబాటు కాల వ్యవధి :** ఐదు సంవత్సరములు. ప్రవేశం పొందిన తరువాత 5 సంవత్సరాలలో 9 పర్యాయాలు పరీక్ష వ్రాసే అవకాశం.

**క్రెడిట్ అక్యుములేషన్ మరియు పరీక్షా విధానం :** అభ్యాసకులు ఒకేసారి అన్ని సబ్జెక్టులలో పరీక్షకు హాజరు కావాలనే నియమం లేదు. ఒకటి కాని అంతకన్నా ఎక్కువ సబ్జెక్టులలో కాని వారి సౌలభ్యాన్ని బట్టి హాజరు కావచ్చును. నిర్ణీత 5 సంవత్సరాలలో ఎప్పుడు వారు కోర్సులో ఎంపిక చేసుకున్న అన్ని సబ్జెక్టులు పాస్ అవుతారో అప్పుడు పాస్ సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయి. సంవత్సరంలో రెండు పర్యాయములు అనగా మార్చి/ఏప్రియల్ మరియు జూన్/జులైలలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడతాయి.

**మార్కుల బదలాయింపు (TOC) :** దేశంలోని గుర్తింపబడిన బోర్డులలో 10వ తరగతి ఫెయిల్ అయినప్పటికీ, అట్టి వారు పాసైన రెండు సబ్జెక్టుల వరకు మార్కులు బదలాయించుకునే అవకాశం. అట్టి సబ్జెక్టులు అడ్మిషన్ పొందిన గత 5 సంIIలలోపు పాసై ఉండాలి.

**ప్రవేశ రుసుము :**

**రిజిస్ట్రేషన్ ఫీజు :** రూ.100/- (అందరికీ)

**అడ్మిషన్ ఫీజు :** జనరల్ కేటగిరి పురుషులకు రూ.1300/-

ఇతరులు : అనగా మహిళలు, SC, ST, BC, మైనారిటీలు, దివ్యాంగులు (CwSN), ట్రాన్స్‌జెండర్లు మరియు ఎక్స్ సర్వీస్ మెన్‌లకు రూ.900/-

గమనిక : అడ్మిషన్ ఫీజు రాయితీ పొందేవారు సంబంధిత ధృవీకరణ పత్రములు ఆన్‌లైన్ అప్లికేషన్‌లో అప్‌లోడ్ చేయవలెను.

**పరీక్షారుసుము :** ప్రతి సబ్జెక్టుకు రూ.100/-

**గమనిక :** దివ్యాంగ (CwSN) విద్యార్థులకు పరీక్ష ఫీజులో రాయితీ కలదు.

## ఇంటర్మీడియట్ (INTERMEDIATE)

ఓపెన్ స్కూల్ ద్వారా SSC లో ఉత్తీర్ణులైన వారితో పాటు పాఠశాలల్లో SSC పూర్తి చేసి వివిధ కారణాల వలన ఇంటర్మీడియట్ చదవలేక పోయిన వారికి, కళాశాల చదువు మానివేసిన వారికి మరియు ఇంటర్ ఫెయిల్ అయిన వారికొరకు సార్వత్రిక విద్యావిధానంలో ఇంటర్మీడియట్ కోర్సు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కోర్సును 2010-11 లో ప్రారంభించింది.

ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.170, Higher Education (I.E.II) Dept., dated : 4-9-2010 ప్రకారం, ఓపెన్ స్కూల్ వారి ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ కళాశాలల ఇంటర్మీడియట్‌కు సమానం. ఈ సర్టిఫికెట్‌కు ప్రభుత్వ గుర్తింపు ఉంది. ఈ సర్టిఫికెట్ ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలకు అర్హత కల్పిస్తుంది.

**ప్రవేశ అర్హతలు :** 10వ తరగతి పూర్తి చేసి, ఆగష్టు 31, 2024 నాటికి 15 సంవత్సరములు నిండిన వారందరికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం. ఇంటర్మీడియట్ కోర్సుకు గుర్తింపు పొందిన ఏదైనా బోర్డు నుండి లేదా APOSS ద్వారా పదవతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి లేదు.

**బోధనా విషయాల (Subjects) ఎంపిక :** ఓపెన్ స్కూల్ నందు బోధనా విషయాలు రెండు గ్రూపులుగా విభజింపబడ్డాయి. అభ్యాసకులే స్వయంగా బోధనా విషయాలను క్రింది గ్రూపుల నుండి ఎంపిక చేసుకునే సౌకర్యం ఉంది.

**గ్రూప్ 'ఎ'** - భాషలు

**గ్రూప్ 'బి'** - మెయిన్ సబ్జెక్టులు (భాషేతర విషయాలు)

**బోధనా మాధ్యమం (Medium of Instruction) ఎంపిక :**

తెలుగు, ఇంగ్లీషు మరియు ఉర్దూ మాధ్యమాలను ఎంపిక చేసుకునే సౌకర్యం ఉంది.

**కోర్సు కాల వ్యవధి :** ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత కొరకు SSC ఉత్తీర్ణత సాధించిన నాటి నుండి రెండు సంవత్సరములు అంతరం ఉండాలి.

**ప్రవేశ చెల్లుబాటు కాల వ్యవధి :** ఐదు సంవత్సరములు. ప్రవేశం పొందిన తరువాత 5 సంవత్సరాలలో 9 పర్యాయాలు పరీక్ష వ్రాసే అవకాశం.

**క్రెడిట్ అక్యుములేషన్ మరియు పరీక్షా విధానం :** అభ్యాసకులు ఒకేసారి అన్ని సబ్జెక్టులలో పరీక్షకు హాజరు కావాలనే నియమం లేదు. ఒకటి కాని అంతకన్నా ఎక్కువ సబ్జెక్టులలో కాని వారి సౌలభ్యాన్ని బట్టి హాజరు కావచ్చును. నిర్ణీత 5 సంవత్సరాలలో ఎప్పుడు వారు కోర్సులో ఎంపిక చేసుకొన్న అన్ని సబ్జెక్టులు పాస్ అవుతారో అప్పుడు పాస్ సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయి. సంవత్సరంలో రెండు పర్యాయములు అనగా మార్చి / ఏప్రియల్ మరియు జూన్ / జులైలలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడతాయి.

**మార్కుల బదలాయింపు (TOC) :** దేశంలోని గుర్తింపబడిన బోర్డులలో ఇంటర్మీడియట్ ఫెయిల్ అయినప్పటికీ, అట్టి వారు పాసైన రెండు సబ్జెక్టుల వరకు మార్కులు బదలాయించుకునే అవకాశం. అట్టి సబ్జెక్టులు అడ్మిషన్ పొందిన గత 5 సంవత్సరాలలోపు పాసై ఉండాలి.

**ప్రవేశ రుసుము :**

**రిజిస్ట్రేషన్ ఫీజు :** రూ.200/- (అందరికీ)

**అడ్మిషన్ ఫీజు :** జనరల్ కేటగిరి పురుషులకు రూ.1400/-

ఇతరులు : అనగా మహిళలు, SC, ST, BC, మైనారిటీలు, దివ్యాంగులు (CwSN), ట్రాన్స్‌జెండర్లు మరియు ఎక్స్ సర్వీస్ మెన్‌లకు రూ.1100/-

గమనిక : అడ్మిషన్ ఫీజు రాయితీ పొందేవారు సంబంధిత ధృవీకరణ పత్రములు ఆన్‌లైన్ అప్లికేషన్‌లో అప్‌లోడ్ చేయవలెను.

**పరీక్షారుసుము :**

ప్రతి సబ్జెక్టుకు రూ.150/- మరియు ప్రాక్టికల్స్ కలిగిన ప్రతి సబ్జెక్టుకు అదనంగా రూ.100/-

**గమనిక :** దివ్యాంగ (CwSN) విద్యార్థులకు పరీక్ష ఫీజులో రాయితీ కలదు.